Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 121 | హైదరాబాద్ | ఆదివారం 22 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# నేడు రైతు భరోసా నిధుల విడుదల

## రేపు రైతుల ఖాతాల్లో జమ.. తొలివిడతలో ఎకరం వరకు సాయం

### నేడు నర్మెట ఆయిల్‌పామ్ కర్మాగారానికి సీఎం ప్రారంభోత్సవం



**తెలంగాణలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ ఒక ఎకరం వరకు సాయం అందేలా రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు అటు నుంచి రైతులకు చేరతాయి. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయి. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేస్తారు. రాష్ట్రంలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు, 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.**

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజాతీర్పు):** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా నిధులను ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో సాయంత్రం 4గంటలకు జరిగే సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయ మంత్రి తుమ్మల, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం వీటిని విడుదల చేస్తారు. తెలంగాణలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ ఒక ఎకరం వరకు సాయం అందేలా రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు అటు నుంచి రైతులకు చేరతాయి. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయి. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేస్తారు. రాష్ట్రంలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు, 48.68 లక్షల మందికి

- మిగతా 2వ పేజీలో



## గ్రేటర్‌పై బీజేపీ గురి

### గెలుపే లక్ష్యంగా సమస్యలపై పోరుకు రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు దిశానిర్దేశం

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజాతీర్పు):** గ్రేటర్ హైదరాబాద్‌పై బీజేపీ దృ ష్టి సారించింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు అధ్యక్షతన జీహెచ్‌ఎంసీ పరిధిలోని జిల్లాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతోపాటు ముఖ్యనాయకులతో శనివారం స మావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇతర నాయకులు

- మిగతా 2వ పేజీలో



## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్

### నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగాలని మోదీ సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 21: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రంజాన్, నౌరు జ్ శు భాకాంక్షలు తెలియజేసిన ఆయన ఈ పర్వదినాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాం తీయ స్థిరత్వానికి ముప్పు, ప్రపంచ సరఫరా గొలుసుకు ఆటంకం కలిగించే కీలక మౌలిక సదుపాయాల పై దాడులను ప్రధాని మోదీ ఖండించారు. నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగాలని.. నౌకామార్గాలు తెరచి ఉంచడం, వాటి ని సురక్షితంగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇరాన్‌లోని భారతీయుల రక్షణకు దేశం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడటం ఇది రెండోసారి. మార్చి 12న ఓసారి ఫోన్ లో సంభాషించిన ప్రధాని.. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు.



# భద్రాచల ఆలయాభివృద్ధికి 300 కోట్లయినా వెచ్చిద్దాం

## మంత్రులతో సీఎం రేవంత్ భేటీలో నిర్ణయం.. దేవాదాయ శాఖ మాస్టర్‌ప్లాన్‌పై చర్చ

### ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దే యోచన.. 2 ప్రాకారాల నిర్మాణం, ప్రదక్షిణల దారి విస్తరణ

### వచ్చే మార్చి నాటికి మొదటి దశ పనులు పూర్తి కావాలి.. పుష్కరాల తర్వాత మళ్లీ పనులు ప్రారంభించండి: రేవంత్‌రెడ్డి.. శ్రీరామనవమి ఉత్సవాలకు భద్రాచలానికి సీఎం

**ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.100 కోట్లను మాత్రమే కేటాయించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉండగా.. ఈ సమావేశంలో రూ.300 కోట్లనైనా వెచ్చించడానికి సిద్ధపడినట్లు తెలిసింది. 2027 జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, అప్పటివరకు చేయగలిగిన పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పుష్కరాల ప్రణాళిక, అంచనాలను రూపొందించుకుని పనులు ప్రారంభించాలన్నారు. 2027 మార్చి 31 నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.**

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజాతీర్పు):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరింత సర్వాంగ సుందరంగా మారనుంది. ఆలయాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి రూ.300 కోట్ల నిధులు వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివ్వ?సరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖతో సమావేశమై.. భద్రాచల ఆలయ అభివృద్ధికి సంబంధించి దేవాదాయ శాఖ రూపొందించిన

- మిగతా 2వ పేజీలో



## శ్రమ ఫలితం మాదైతే శిలాఫలకాలు మీవా?

### మాజీ మంత్రి హరీశ్‌రావు

ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖను చూపిస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ అంటేనే తెలియని ఈ ప్రాంత రైతులకు సాగుపై అవగాహన కల్పించి 12 వేల ఎకరాల్లో సాగు చేయించామని, ?

- మిగతా 2వ పేజీలో



## అమెరికా మాపై దాడిచేస్తే మేం భారత్‌పై బాంబులేస్తాం

### ఢిల్లీ, ముంబై మా లక్ష్యాలు

### పాక్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ వాచాలత్వం

న్యూఢిల్లీ: కరడుగట్టిన ఛాందసవాదం, వితండవాదానికి పాకిస్తాన్ చిరునామా అని ఆ దేశ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ మారోమారు నిరూపించారు. భారత్ మీద తమ అంతులేని విద్వేషాన్ని తన వాచాలత్వం ద్వారా బాసిత్ మరోమారు రుజువుచేసుకున్నారు. పశ్చిమాసియా యుద్ధం దక్షిణాసియాకు విస్తరించి అమెరికాగనక పాకిస్తాన్‌పై దాడి చేస్తే ప్రతిగా అమెరికాపై దాడిచేయాల్సిందిపోయి భారత్‌పై బాంబులేస్తామని బాసిత్ అత్యంత నిర్లక్ష్యంగా మాట్లాడారు. దీంతో పాకిస్తాన్ దౌత్యవర్గాల్లోనూ జిహాదీవాదం ఒంటబట్టించుకున్న వితండవాదులకు కొదవలేదని భారత్ నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. సీఎన్‌ఎన్--న్యూస్18తో జరిగిన ఒక చర్చావేదికలో

- మిగతా 2వ పేజీలో



### ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ

## ప్రైవేటు బిల్లు

### శుక్రవారం శాసనసభలో ప్రవేశపెడతాం

కాంగ్రెస్ ప్రభుత్వ హామీలే కనుక మద్దతివ్వాలి: కేటీఆర్



## యాదాద్రికి ఎంఎంటీఎస్

### వచ్చే నెలలో పనులు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

### రెండో దశలో రాయగిరి వరకు 33 కి.మీ.లైన్‌ల నిర్మాణం

### రూ.430 కోట్లతో చేపట్టనున్న దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజాతీర్పు):** యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టు పనులు త్వరలో పట్టాలెక్కనున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోదీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా దక్షిణమధ్య రైల్వే ఈ ప్రాజెక్టును చేపట్టింది. రెండున్నరేళ్లలో పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఇటీవల ఈ ప్రాజెక్టు

- మిగతా 2వ పేజీలో

# నేడు రైతు భరోసా నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ పంటకు కొత్త శకం ప్రారంభంకానుంది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ కర్మాగారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఆదివారం ప్రారంభంకానుంది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట, అప్పారావుపేటలో ఆయిల్‌పామ్ కర్మాగారాలు ఉండగా.. ఇది మూడోది. ఆయిల్‌పామ్ గెలలను కొనేందుకు ప్రస్తుతం అశ్వారావుపేట, అప్పారావుపేట పరిశ్రమలే ఉన్నాయి. ఇది రైతులకు రవాణాపరంగా భారంగా మారింది. ఈ తరుణంలో నర్మెట కర్మాగారం అందుబాటులోకి రానుండటంతో సిద్దిపేటతోపాటు ఉత్తర, దక్షిణ తెలంగాణలోని 18 జిల్లాల రైతులకు మేలు జరగనుంది. అధునాతన సాంకేతికతతో నిర్మించిన ఈ పరిశ్రమలో రూ.80 కోట్లతో రిఫైనరీని సైతం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఇది సిద్ధమైతే స్థానికంగానే పామాయిల్‌ను ఉత్పత్తి చేయొచ్చు. రాష్ట్రంలో మరో ఆరు కర్మాగారాల నిర్మాణం వడివడిగా సాగుతోంది. ఖమ్మం జిల్లా కల్లూరుగూడెం, కొణిజర్ల, గద్వాల జిల్లా బీచుపల్లి, ములుగు జిల్లా ఇంచర్ల, పెద్దపల్లి జిల్లా పెద్దరాత్‌పతి, వనపర్తి జిల్లా సంకిరెడ్డిపల్లిలో ఈ సంవత్సరాంతానికి అవి అందుబాటులోకి రానున్నాయి.

### పంటల మార్పిడికి 'బోనస్'!

పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్రంలో కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్‌పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతియేటా రెండు సీజన్లలో 30 రకాల పంటలను 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి. ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకంగా క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు ఇచ్చింది. ఆయిల్‌పామ్‌తోపాటు ఇతర నూనెగింజలు, పప్పుధాన్యాలు, మొక్కజొన్న, వేరుసెనగ, పసుపు పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు సమాచారం. అందులో భాగంగానే 2026-27 బడ్జెట్‌లో పంటల బోనస్‌కు మొత్తంగా రూ.3,500 కోట్లను కేటాయించినట్లు తెలుస్తోంది.



# యాదాద్రికి ఎంఎంటీఎస్

(మొదటి పేజీ తరువాయి)

యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టును చేపట్టాయి. భూమి, వనరులు, అవసరమైన నిధులను అందజేసేందుకు అప్పటి ప్రభుత్వం నిరాకరించింది. దీంతో ఇది పెండింగ్ జాబితాలో పడింది. చివరకు రైల్వేశాఖే సొంత నిధులతో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయించుకుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పలు దఫాలుగా నిధులు కేటాయించింది. దీంతో సికింద్రాబాద్ నుంచి చర్లపల్లి, ఘట్‌కేసర్ మీదుగా రాయగిరి వరకు 33 కి.మీ. మేర రూ.430 కోట్ల అంచనాలతో నిర్మించనున్నారు. కొత్తలైన్‌లను నిర్మించడంతో పాటు అవసరమైన చోట్ల డబ్లింగ్, విద్యుదీకరణ, రైల్వేస్టేషన్‌ల నిర్మాణం, ఆధునికీకరణ తదితర పనులు చేపట్టనున్నారు. ఈ మార్గంలో ఎంఎంటీఎస్ రైళ్లు అందుబాటులోకి వస్తే భక్తకోటి ఇష్టదైవం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం మరింత సులభతరం కానుంది. తక్కువ చార్జీలతోనే ప్రయాణికులు రాకపోకలు సాగించచ్చు. రాయగిరి వరకు ఎంఎంటీఎస్‌లో వెళ్లి అక్కడి నుంచి 4 కి.మీ.రోడ్డు మార్గంలో యాదాద్రికి చేరుకోవచ్చు.(ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో, సొంత వాహనాల్లో ప్రతి రోజు వేలాది మంది భక్తులు యాదాద్రి దర్శనానికి వెళు న్నారు. ఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే లింగంపల్లి నుంచి నేరుగా యాదాద్రికి వెళ్లవచ్చు. ఉందానగర్ నుంచి సికింద్రాబాద్ మీదుగా చేరుకొవచ్చు. మేడ్చల్ నుంచీ యాదాద్రికి సులభంగా రాకపోకలు సాగించవచ్చు.

### అభివృద్ధి పరుగులు..

యాదాద్రికి ఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పరుగులు పెట్టే అవకాశం ఉంది. అప్పట్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన సమయంలోనే ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం దీన్ని పట్టాలెక్కించనున్న దృష్ట్యా డిమాండ్ పెరగవచ్చని అంచనా. ప్రయాణికుల రద్దీ, డిమాండ్ మేరకు వ్యాపార కార్యకలాపాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

# అమెరికా మాపై దాడిచేస్తే మేం భారత్‌పై బాంబులేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బాసిత్ మాట్లాడారు. "యుద్ధంలో ఇరాన్‌పై ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తే ఆ తర్వాత సమీపంలో ఉన్న పాకిస్తానే ఇజ్రాయెల్‌కు తదుపరి లక్ష్యంకావొచ్చు. ఇజ్రాయెల్ చెప్పుడుమాటలు వినే అమెరికాకు అప్పుడు పాకిస్తాన్ అణుకార్యక్రమాలు రుచించకపోవచ్చు. అప్పుడు పాకిస్తాన్‌పై అమెరికా దాడులు చేయొచ్చు. ఇలా జరగడానికి అవకాశం లేదు. కానీ ఒకవేళ దాడి చేస్తే ప్రతిదాడి చేసే సత్తా పాకిస్తాన్‌కు ఉంది. అయితే ప్రతిదాడి కోసం అమెరికా ప్రధాన భూభాగం లేదా గల్ఫ్ లేదా ఇజ్రాయెల్‌పై మేం దాడిచేయడం కష్టమవుతుంది. అవన్నీ మాకు సుదూరంగా ఉన్నాయి. సమీప లక్ష్యం మీదే మేం దాడిచేయగలం. అలాంటి సమీప లక్ష్యం ఒక్క భారత్ మాత్రమే. ఏమాత్రం ఆలస్యంచేయకుండా ముంబై, న్యూఢిల్లీలపై దాడులుచేస్తాం. తర్వాత ఏం జరుగుతుందనే దానితో మాకు సంబంధంలేదు. అప్పటి పరిస్థితులకు తగ్గట్లుగా అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటాం"అని అన్నారు. "మాపై దాడులు జరుగుతున్నప్పుడు మాకు కనిపించే ఏకైక మార్గం ఇండియానే. భారత్‌లోని మెట్రోపాలిటన్ నగరాలపై దాడులు చేస్తాం"అని అన్నారు. దీంతో భవిష్యత్‌లో అమెరికాతో సంబంధాలు చెడిపోతే దాని విపరిణామాలను భారతే ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నట్లు బాసిత్ మాట్లాడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శత్రుదేశం(అమెరికా)పై ఎదురుదాడి చేసే దమ్ములేక పొరుగుదేశంపై బాంబులేసే నిస్సహాయ పాకిస్తాన్ వైఖరి బాసిత్ మాటలతో బహిర్గతమైందని అంతర్జాతీయ రాజకీయవిశ్లేషకులు తప్పుబడుతున్నారు. "బాసిత్ వ్యాఖ్యలను తేలిగ్గా కొట్టేయడానికి వీల్లేదు. సైన్యం కనుసన్నల్లో నడిచే పాక్ ప్రభుత్వాల కుటిలనీతిలో నిర్లజ్జ నియమాలు ఎలా ఉంటాయో బాసిత్ మాటలు తేటతెల్లం చేస్తున్నాయి. యుద్ధం దక్షిణాసియాకు విస్తరిస్తే పాకిస్తాన్ పట్ల మనం ఇంకెంత అప్రమత్తంగా ఉండాలనే విషయాన్ని బాసిత్ మాటలు హెచ్చరిస్తున్నాయి"అని భారత నిఘా వర్గాలు సూచించాయి.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు బిల్లు

## శుక్రవారం శాసనసభలో ప్రవేశపెడతాం

### కాంగ్రెస్ ప్రభుత్వ హామీలే కనుక మద్దతివ్వాలి: కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజాతీర్పు):**

"ఆరు గ్యారంటీలకు గానూ మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన అరహామీ తప్ప ఏమీ అమలు కాలేదు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ వచ్చే శుక్రవారం శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించాం. అందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతివ్వాలి" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం పార్టీ సీనియర్ నేతలు, న్యాయ నిపుణులతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ సీనియర్ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. 2023 డిసెంబరు 7న సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఆరు గ్యారంటీలకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించిన వీడియోను, అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంలో



గ్యారంటీలకు చట్టబద్ధత అంశానికి సంబంధించి మాట్లాడిన వీడియోను కేటీఆర్ ప్రదర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "1986లో సీఎంగా ఎన్టీఆర్ ఉన్న సమయంలో అప్పటి భాజపా శాసనసభాపక్ష నేత విద్యాసాగర్‌రావు శాసనసభలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. అప్పటి ప్రభుత్వం బిల్లును ఆహ్వానించి ఆమోదించింది. ప్రతిపక్షంగా మేం బిల్లు ప్రవేశపెడుతున్నాం. భాజపా వ్యతిరేకించినా ఇబ్బందేమీ ఉండదు. ప్రైవేటు మెంబర్ బిల్లుకు ప్రభుత్వం సహకరించాలి. మహాలక్ష్మి, చేయూత, రైతుభరోసా, కౌలు రైతులకు సహాయం, విద్యాభరోసా వంటి హామీలు ఏమయ్యాయి" అని కేటీఆర్ ప్రశ్నించారు.

### సీఎం సంతకం పెట్టిన ఫైల్ ఏమైంది?

"ప్రభుత్వం ఏర్పడి సుమారు 840 రోజులు గడిచాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టింది. శాసనసభలో ఆరు గ్యారంటీల బిల్లుకు చట్టబద్ధత వస్తే 72 లక్షల మంది రైతులకు డబ్బులు వస్తాయి. పంట బోనస్ బోగస్ కాకుండా ఉంటుంది. ఈ చట్టం వస్తే ఆటో డెబిట్ ద్వారా లబ్ధిదారులకు డబ్బులు వస్తాయి. హామీలు చట్టబద్ధంగా అమలవుతాయి. బిల్లుకు మద్దతివ్వాలని అవసరమైతే అన్ని పార్టీలకు లేఖలు రాస్తాం. అభయహస్తం చట్టం తీసుకొస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. సీఎం పెట్టిన సంతకం ఫైల్ దొరకడం లేదని అంటున్నారు.

దిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా? ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంలో కాలిపోయిందా? అనే అనుమానం ఉంది. లేకపోతే మొదటి సంతకమే మోసంతో మొదలైందా? అందుకే బిల్లు పెడుతున్నాం. ఒకవేళ ప్రభుత్వం బిల్లుకు ముందుకు రాకపోతే న్యాయపరంగా ముందుకెళ్తాం. ఈ బిల్లుపై న్యాయనిపుణులతో చర్చిస్తాం. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకుంటాం" అని కేటీఆర్ పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు గంగుల కమలాకర్, వినోద్‌కుమార్, రవిచంద్ర, శ్రావణ్‌కుమార్, వివేకానంద, కవిత, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచల ఆలయాభివృద్ధికి

# 300 కోట్లయినా వెచ్చిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్‌ప్లాన్‌పై చర్చించారు. ఆలయం కోసం ఇప్పటివరకు పూర్తయిన భూసేకరణ, అభివృద్ధి డిజైన్లను సీఎం పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.100 కోట్లను మాత్రమే కేటాయించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉండగా.. ఈ సమావేశంలో రూ.300 కోట్లనైనా వెచ్చించడానికి సిద్ధపడినట్లు తెలిసింది. ఆలయంలో కొత్తగా రెండు ప్రాకారాలు నిర్మించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతోపాటు ఆలయం చుట్టూ ఉన్న ప్రదక్షిణల దారిని మరింత వెడల్పు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఇది నలువైపులా సరిసమానంగా లేదు. ఒక చోట ఇరుకుగా, మరోచోట ఎక్కువ వెడల్పుతో ఉంది. దీనిని నలుదిక్కులా సరిసమానంగా విస్తరించాలని నిర్ణయించారు. వీటితోపాటు కల్యాణ మండపాలను మరింత అభివృద్ధి చేయడం, ఆలయానికి అవసరమైన ఇతర కట్టడాలను నిర్మించడం వంటి పనులను చేపట్టనున్నారు. కాగా, ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తి ఆగమ శాస్త్రాల ప్రకారం భద్రాచల ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దశలవారీగా ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. 2027 జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, అప్పటివరకు చేయగలిగిన పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పుష్కరాల ప్రణాళిక, అంచనాలను రూపొందించుకుని పనులు ప్రారంభించాలన్నారు. 2027 మార్చి 31 నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులను పూర్తి చేయడానికి వీలుగా ఇప్పటినుంచే ప్రణాళికను, అంచనాలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, బలరాం నాయక్, సీఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ నెల 27న భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.




# గ్రేటర్‌పై బీజేపీ గురి

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యా రు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు రాంచందర్‌రావు పలు అంశాలపై దిశానిర్దేశం చేసినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మూడు కార్పొరేషన్లలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్ణయాలు, కార్పొరేషన్ ఎన్నికలపై మాట్లాడినట్లు తెలిసింది. జీహెచ్ ఎంసీని మూడు కార్పొరేషన్లుగా చేసిన నేపథ్యంలో డివిజన్లు భారీగా పెరిగాయని, దీంతో స్థానికంగా డివిజన్ కమిటీలను నియమించుకోవాలని నాయకులకు ఆయన సూచించారు. స్థానికంగా ఉండే ప్రజా సమస్యలపై నేతలు పోరాటం చేయాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేలా కార్యాచరణతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్య పోరాటంలో నాయకులు చురుకుగా వ్యవహరించాలని తెలిపారు. దీంతోపాటు కాంగ్రెస్ అసమర్థ పాలనపై ఈనెల 23న చేపట్టబోయే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని, ఇందుకు కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని రాంచందర్ రావు దిశానిర్దేశం చేసినట్లుగా తెలిసింది.

# శ్రమ ఫలితం మాదైతే శిలాఫలకాలు మీవా?

(మొదటి పేజీ తరువాయి)



ఆ ఘనత తమకే దక్కుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నర్మెటలో నిర్మించిన ఆయిల్‌పామ్ కర్మాగారం ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రికి శనివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. లేఖను సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో విడుదల చేసి మాట్లాడారు. "నర్మెటలోని ఫ్యాక్టరీలో 20 కోట్ల లీటర్ల నీటి పాండ్‌ను ఏర్పాటు చేశాం. ఇదంతా కూడా కాళేశ్వరం జలాలతోనే సాధ్యమైంది. 2021లోనే పరిశ్రమకు 62 ఎకరాలు, నిర్మాణానికి రూ.300 కోట్లు మంజూరు చేశాం. కాళేశ్వరం కూలిందన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే ఆ పరిశ్రమను ప్రారంభిస్తున్నారు. కాళేశ్వరం తెలంగాణకు వరం. ముఖ్యమంత్రి ఆ నీటిని నెత్తిన చల్లుకుని పాప పరిహారం చేసుకోవాలి. మా ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులను అడ్డుకోవాలని చూసినా... మొక్కవోని దీక్షతో పూర్తి చేశాం. నేను ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నపుడే సిద్దిపేటలో రూ.3.60 కోట్లతో సెంట్రల్ డ్రగ్‌స్టోర్, రూ.25 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి, నంగునూరు మండలం గట్లమల్యాలలో రూ.1.43 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సిద్దిపేటలో రూ.1.43 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇవన్నీ మంజూరు చేసి పూర్తి చేశాం. వాటికే మీరు శిలాఫలకాలు వేసుకుని ప్రారంభిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మా హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులకే రిబ్బన్ కట్ చేస్తున్నారు. శ్రమ ఫలితం మాదైతే.. శిలాఫలకాలు మీవా" అని ప్రశ్నించారు. 'సిద్దిపేట శివారులోని ఎన్సాన్‌పల్లిలో భారాస హయాంలో రూ.78 కోట్లతో జిల్లా కారాగారం నిర్మించాం. ఎంతో వ్యయప్రయాసలకోర్చి 30 ఎకరాల భూసేకరణ చేసి అత్యున్నత ప్రమాణాలతో నిర్మించాం. కట్టించింది మేమైతే శిలాఫలకం మీదా? ఇప్పటికీ సిద్దిపేట నియోజకవర్గంలో 22,819 (52 శాతం) మంది రైతులకు రుణమాఫీ కాలేదు. రూ.300 కోట్ల రుణమాఫీ బకాయి పడ్డారు. ఒక్క నర్మెటలోనే 350 మందికి రుణమాఫీ కాలేదు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటలో అడుగుపెడుతున్నారు? రైతుబంధు ఇస్తామనడం సంతోషమే. కానీ రెండేళ్ల నుంచి మూడు పంటలకు ఎగ్గొట్టారు కదా.. దాని సంగతేంటి? సిద్దిపేటలో రద్దు చేసిన రూ.1,070 కోట్ల అభివృద్ధి పనులను వెంటనే పునరుద్ధరించాలి' అని డిమాండు చేశారు.

# చిల్వాకోడూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం

## ఎడ్లబండి పోటీలు నిర్వహించిన సర్పంచ్.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 21:**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా ఎడ్ల బండి పోటీలు నిర్వహించారు చిలు వాకోడూర్ గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి . ఈ పోటీలలో మొదటి మరియు రెండవ బహుమతి సాధించిన టువంటి తాళ్లగట్టు అంజన్న స్వామి, మాదాసు వెంకట శివ గారికి చిల్వకోడూరు గ్రామ సర్పంచ్ మరియు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ మొదటి బహుమతిగా 21,016/- రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి గ్రామ ఉప సర్పంచ్ దీటి మహేష్ 10,016/-రూపాయలు ఇవ్వడం జరిగిందిలి. మూడో బహుమతి గెలుపొందిన వారికి భీమ్ రాజు పల్లి 6వ వర్డ్ సభ్యులు రేవల్ల రాజయ్య గౌడ్ గంగవ్వ గారు 5,016/-రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి బహుమతి ప్రథనోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వివిధ గ్రామాల సర్పంచులు మ్యాక స్వామి, వెంగలాపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి, నంది పల్లె సర్పంచ్ ఈర్నాల రాజేశ్వరరావు, రంగదామునిపల్లె సర్పంచి జెల్లా అఖిల-అనిల్,భీమరాజుపల్లి సర్పంచ్ గంగచారి, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్, ఆత్మకూర్ సర్పంచ్ రాజం పోచమ్మ తిరుపతి, చిల్వకోడూర్ గ్రామ వార్డు సభ్యులు ఓరగంటి లచ్చయ్య, గంధం కోమల నర్సయ్య, కంపెల్లి మనీషా- శ్రీకాంత్, తోట్ల సంధ్యారాణి సురేష్ ,మాజీ సర్పంచులు వెంకటేశం, రాజిరెడ్డి, చిర్ర గంగాధర్ కందుకూరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, చిల్వకోడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండి బుజ్జన్న, పాక్సమాజీ డైరెక్టర్ జంగం నాగయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మజ్జు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో మల్టీ జోన్ - 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**( కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 21 :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర ఆలయంలో మల్టీ జోన్ - 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గారు శనివారం రోజున స్వామి వారికి ఐజిపి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి మల్టీ జోన్ -1ఐజిపి గారు వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ ఈ.ఓ రమాదేవి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐజిపి గారు పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తారని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆలయ ఈ. ఓ రమాదేవి,వేములవాడ,సిరిసిల్ల,డీఎస్పీలు శ్రీనివాస్,నాగేంద్రచారి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

**వేములవాడ, మార్చి 21 (ప్రజాతీర్పు)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సోలార్ సిస్టం ఆవిష్కరించిన ఎమ్మెల్యే...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 21.**

జగిత్యాల క్లబ్ లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి లో భారత దేశంలోనేతెలంగాణ ముందు వరుసలో ఉంది. ఈరోజు ప్రారంభించిన సోలార్ ప్యానెల్ తో 14 లక్షలతో 40 కోలో వాట్ ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. సోలార్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారని కొనియాడారు. ప్రజలు కూడా ప్రకృతి ప్రసాదించిన సూర్యరష్మీ తో వచ్చే విద్యుత్ వినియోగాన్ని ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,క్లబ్ సెక్రటరీ ముస్కు రాంగోపాల్ రెడ్డి,గట్టు సతీష్,కౌన్సిలర్ మమత రామకృష్ణారెడ్డి,క్లబ్ సభ్యులు,కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 21.**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణ మంచి నీళ్ల బావి ఈద్గా వద్ద, ఖిల్లా జగిత్యాల లో ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ లు పట్టణ నాయకులు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనాథలైన చిన్నారులు. ఎస్సై దంపతుల ఆత్మహత్య


- భార్య మృతి తట్టుకోలేక ఎస్సై ఆత్మహత్య.
- మూడు రోజుల వ్యవధిలో దంపతుల మృతి
- జమ్మికుంటలో విషాద చాయలు.. అనాథలైన ఇద్దరు చిన్నారులు

**జమ్మికుంట, మార్చి 21 ప్రజాతీర్పు**

కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రాణంగా ప్రేమించిన భార్య మరణాన్ని తట్టుకోలేక ఓ పోలీస్ అధికారి బలవన్మరణానికి పాల్పడ్డారు. మూడు రోజుల వ్యవధిలోనే భార్యాభర్తలిద్దరూ మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

**అత్తగారింట్లో విగతజీవిగా..**

కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ యాదవ్, శనివారం జమ్మికుంట మండలం సీతంపేటలోని తన అత్తగారింటికి వచ్చారు.




ఇంటికి వచ్చిన తర్వాత 'డ్రెస్ మార్చుకుంటాను' అని చెప్పి గదిలోకి వెళ్లిన ఆయన, ఎంతసేపటికీ బయటకు రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు తట్టినా లోపల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో వారు తలుపులు బద్దలు కొట్టి చూడగా, చంద్రశేఖర్ యాదవ్ ఉరివేసుకుని విగతజీవిగా కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మృతితో కుంగిపోయిన ఎస్సై ఈ ఆత్మహత్య వెనుక పెను విషాదం దాగి ఉంది. రెండు రోజుల క్రితమే చంద్రశేఖర్ భార్య దివ్య తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ గన్నేరు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. అప్పటి నుండి చంద్రశేఖర్ తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఎవరితోనూ మాట్లాడకుండా మౌనంగా ఉంటూ తీవ్ర మనస్తాపం చెందారు. భార్య మరణించిన మూడు రోజులకే ఆయన కూడా అదే బాట పట్టారు.అనాథలైన చిన్నారులు ఈ హఠాత్పరిణామంతో వారిద్దరి సంతానమైన ఇద్దరు చిన్న పిల్లలు అనాథలుగా మిగిలారు. అమ్మానాన్నలు ఇద్దరూ లేరన్న విషయం తెలియక వారు బిక్కుబిక్కుమంటూ ఉండటం చూసి స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 21**

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి వారి ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 23న సోమవారం రోజున జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని మహేష్ వర్మ మండిపడ్డారు. వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి, వాటికి రాజ్యాంగ రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడంతో పాటు, బీసీల హక్కులను కాలరాస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తక్షణమే ఎత్తివేయాలని ఆయన హెచ్చరించారు. శాసన మండలి ఆమోదం లేకుండానే కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన అధికారులపై, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారిని వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన విచారణ చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కదలిరండి - బీసీల సత్తా చాటండి! బీసీలకు జరుగుతున్న ఈ అన్యాయం పై గళమెత్తడానికి సోమవారం మంచిర్యాలలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి బీసీ సంఘాలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మహేష్ వర్మ పిలుపునిచ్చారు.



## బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ మండల మరియు పట్టణ కమిటీ నియామకం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 21**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కమిటీ,పట్టణ కమిటీ ని , శనివారం విశ్వకర్మ సంఘ భవనంలో బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్,డ ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్,జేఏసీ జిల్లా ఇంచార్జి దువ్వాక శివ మహారాజ్ ఆధ్వర్యంలో మండల డ పట్టణ బీసీ ఎస్సీ ఎస్టీ -జేఏసీ కమిటీ నీ నియమించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ -జేఏసీ అధ్యక్షునిగా తాడురీ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా ఏనుగందుల తిరుపతి ప్రధాన కార్యదర్శిగా బాలే అశోక్ గొల్లపెల్లి పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షులు శతల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఏనుగందుల అశోక్, ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్ గార్లను నియమించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ ల హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలకి సిద్ధం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కచ్చు కొమరయ్య,నరసాపురం రవీందర్, చౌటపల్లి తిరుపతి, కట్ట మహేష్, సిరికొండ తిరుపతి, జంగిలి సత్యం,పొనగంటి రాజరత్నం, మేకల ప్రేమ,సిరికోట భూమయ్య జేరిపోతుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో సైడ్ డ్రైనేజీ పనుల ప్రారంభం

**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా తీర్పు)**

రానున్న వర్షాకాలంలో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి.గతంలో వర్షాకాలంలో రోడ్లపై నిలిచిన నీటితో ప్రజలు, వాహనదారులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో అత్యవసరమైన చోట్ల శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యతతో అందుబాటులోకి తెస్తామని వారు స్పష్టం చేశారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనితమొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, స్థానిక నాయకులు కొల్లూరి మల్లయ్య, కుక్కల మమతసంభారాజు, అనిల్, బిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**జమ్మికుంట మార్చి 21 ప్రజాతీర్పు**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అలాగే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ కి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. మంత్రులకు శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను ఆలయ చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది. శ్రీరామనవమికి కరీంనగర్ ఇన్చార్జి మంత్రిని అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ని రావాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్,మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక ఐక్యతకు ప్రతీకగా రంజాన్ వేడుకలు







నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.

**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా తీర్పు)**

రంజాన్ పండుగను పురస్కరించుకుని చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో నిర్వహించిన నమాజ్ కార్యక్రమం మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు వేదికగా నిలిచింది.ఈ వేడుకల్లో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి తమ పోలీసు సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం, వారితో కలిసి వేడుకల్లో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మొహమ్మద్ రఫీ, సలీం, యాకుబ్ పాషా, సుభాన్, నిజాముద్దీన్, యాసీన్, రియాజ్, సైఫుల్లా, రఫీ, సాబీర్, సాధిక్, అజీమ్ తదితరులతో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే రైతాంగ మహోత్సవాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం





- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు పొన్నం ప్రభాకర్,

**సిద్దిపేట, మర్చి 21 (ప్రజా తీర్పు )**

నర్మేట లో రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్.. హెలిప్యాడ్ పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. అక్కడి నుండి నేరుగా కర్మాగారం ప్రారంభోత్సవం చేసే ప్రదేశానికి వెళ్లి అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు.. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన 150 స్టాల్ లను పరిశీలించారు.. ముఖ్యమంత్రి స్టాల్ లు పరిశీలించి ఆయిల్ రిఫైనరీ కి శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. అక్కడి నుండి సభ స్థలి లో ఏర్పాట్లను పరిశీలించారు.. అనంతరం విలేకర్ల సమావేశం లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రేపు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తారు.. రిఫైనరీ కి శంకుస్థాపన చేస్తారు.. రైతులంతా ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలి.. దీని ద్వారా ఎలాంటి నష్టాలు లేకుండా లాభాలు ఉంటాయి. గంటకు 30 టన్నుల నుండి 180 టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది..తెలంగాణ నడిగడ్డ సిద్దిపేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రి గారు ప్రారంభోత్సవం చేయబోతున్నారు ఆయిల్ ఫామ్ 30 జిల్లాలో గత 4-5 సంవత్సరాలుగా ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చారు.. 30 జిల్లాలో ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చాయి..సిద్దిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ముఖ్యంగా ఉండబోతుంది.. నేను వ్యవసాయ శాఖ మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కి చేశాను.. 32 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పడింది.. 2024 జనవరి లో టెండర్లు పిలవడం జరిగింది.. తరువాత డిసెంబర్ వరకు ఆ టెండర్లు జరిగాయి.. 300 కోట్లు ఈ ఫ్యాక్టరీ కి ఖర్చు చేయడం జరిగింది.. 30 టన్నుల నుండి 120 టన్నుల వరకు దీని సామర్థ్యం ఉంది.. అతి తక్కువ సమయంలో కేవలం 16 నెలల్లోనే పూర్తి చేసిన దేశంలోనే మొదటి ఫ్యాక్టరీ.. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి అవకాశం ఉంది.. గతంలో రాష్ట్రంలో ఎక్కడ సాగు చేసిన దానిని అశ్వారావుపేట కి తీసుకెళ్లాల్సి వచ్చేది.. అందుకే సిద్దిపేట జిల్లాలో తక్కువ సమయంలో ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయడం జరిగింది.. ఇక్కడే వచ్చే వెస్టేజెస్ తో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది..ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నాం.. ఇక్కడే స్వతంత్రముగా ఆయిల్ రిఫైనరీ ప్రారంభిస్తున్నాం.. ఇక్కడి నేరుగా విజయ బ్రాండ్ ద్వారా లబ్ధిదారులకు ఆయిల్ వస్తుంది. గెల అమ్మిన మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు వస్తాయి.. తెలంగాణ లో ఎక్కడ ఆయిల్ ఫామ్ సాగు చేసిన ఆయిల్ ఉత్పత్తి ఇక్కడి నుండే జరుగుతుంది. మలేషియా కంటే కూడా మన దగ్గర అధిక ఆయిల్ ఇక్కడి నుండే వస్తుంది.. ఏ వాతావరణంలో అయినా ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చు.. మల్లన్న సాగర్ రాకముందే ఇక్కడ మొక్కలు పెట్టడం జరిగింది.. ఈ ఫ్యాక్టరీ ప్రజలది.. పాలకులు మారిన ప్రభుత్వం మారదు.. కాళేశ్వరానికి జీవనాడి ఎల్లంపల్లి ..మీరు ఎక్కడి నుండి ఎక్కడికి నీళ్లు తరలించాలన్న ఎల్లంపల్లి కీలకం.. ఎల్లంపల్లి నిర్మించింది కాంగ్రెస్ పార్టీ.. ఎల్లంపల్లి నుండి మంచి నీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే .. స్విచ్ వేరే ప్రభుత్వం వాళ్ళు నొక్కారు.. పెండింగ్ ఉన్న ప్రాజెక్ట్ లు పూర్తి చేసీ ప్రజల అవసరాలు తీర్చే బాధ్యత ప్రభుత్వాలది.. కేంద్ర ప్రభుత్వం మా వాటా గా మా హక్కుగా రావాల్సింది ఇస్తున్నారు.. అందులో మీరు ఇచ్చేది ఏముంటది.. నా స్థానంలో నేను లేకున్న ఎవరున్నా..ఇక్కడ ఫ్యాక్టరీ వచ్చేది.. ఇక్కడైతేనే ప్రజలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తో చెప్పి నిధులు మంజూరు చేసుకున్నాం.. నేను వచ్చిన తరువాత 5 ఫ్యాక్టరీ లు సంతకం చేసిన ముందుగా పూర్తి చేసింది నర్మెట.. ఇది అన్ని జిల్లాలకు అనుగుణంగా మధ్యలో ఉంటుంది..హైదరాబాద్ కి దగ్గర లో ఉంటుంది.. ఈ ఫ్యాక్టరీ ఆయిల్ ఫామ్ రెమ్యునరేషన్ నుండి కట్టాము..ఇది ప్రజల డబ్బు..ప్రజల సొత్తు.. భారతదేశంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ లో ముందుండాలి.. నేను మంత్రి అయిన తర్వాత 13 వేలు ఉండే ఇప్పుడు 21 వేలు టన్ను అయింది.. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఆయిల్ ఫామ్ సాగును నేను ప్రమోట్ చేస్తున్నా.. 10 సంవత్సరాల్లో మీరు చేసిన రుణమాఫీ కరెక్ట్ అని మీరు భావిస్తే మీకు ఈ గతి పట్టదు.. ఎన్నికలు వచ్చినప్పుడల్లా నీరు నాలుగు టర్మ్ లలో డబ్బులు వేయడం వల్ల రైతు పై రుణభారం పడింది.. రైతు వద్దులే 8 వేల కోట్లు అయింది.. మేము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పాం..మేము ఒకే సారి రుణమాఫీ చేశాం.. గత ప్రభుత్వం విడతల వారిగా వేయడం వల్ల ఆ డబ్బులు వడ్డీలకే సరిపోలేదు.. పంట రుణాలు అంటే ఒక సంవత్సరానికి ఇచ్చే స్టార్ట్ టర్మ్ రుణాలు.. కమర్షియల్ లోన్స్ లో భూమి తాకట్టు పెట్టి ఇచ్చే రుణాలు.. తెలంగాణ లో అన్ని బ్యాంకులను 2 లక్షల లోపు ఉన్న రైతుల వివరాలు తెప్పించడం జరిగింది.. 25 లక్షల మందికి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేయడం జరిగింది.. 25 లక్షల పేర్లు శాసన సభ లో పెట్టాం.. దేశంలో మొదటిసారి 21 వేల 671 కోట్లు ఒకేసారి రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో తెలంగాణ ఒకటే. మళ్ళీ పెండింగ్ లో ఏదైనా సాంకేతిక సమస్య ఉండి రుణమాఫీ కానీ వారికి మహబూబ్ నగర్ సభ వేదికగా మళ్ళీ 3 వేల కోట్లు ఇవ్వడం జరిగింది తరువాత వచ్చిన ఏ ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు.. పార్లమెంట్ ఎన్నికలు ,ఉప ఎన్నికలు ,పంచాయతీ ఎన్నికల్లో ఎక్కడ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు.. రెండు సంవత్సరాల్లో రేవంత్ రెడ్డి ఏం చేశారో ప్రజలు ఇచ్చే తీర్పు నిదర్శనం.. ప్రజలకు కన్ఫ్యూజన్ లేదు..అసత్య ఆరోపణలు బంద్ చేయాలి. కోహెడ మొక్కజొన్న రైతులు అడగగానే మొక్కజొన్న కేంద్రాలు తెరిచాం.. కానీ మా వల్లే తెరిచారని ప్రకటించుకున్నారు.. ఎప్పటికి అబద్ధాలు ఆడడమేనా..? రైతు భరోసా కి 2018-19 లో 5 నెలలు తీసుకున్నారు 2020-21 లో 5 నెలలు తీసుకున్నారు భారతదేశంలో 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మాత్రమే.. మీరు చేసిన 8 1/2 లక్షల కోట్లకు 7 వేల కోట్ల వడ్డీ కట్టాలి.. ఆర్థిక పరిస్థితి మీరు చేసిన అప్పులకు వడ్డీకే సరిపోతుంది. మీరు ఇచ్చిన హామీలు ఎన్ని పూర్తి చేశారు.. దళితులకు 3 ఎకరాలు ఏమైంది.. దళిత బంధు ఏమైంది..మేము వచ్చిన 48 గంటల్లో మహా లక్ష్మీ ద్వారా మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..500 కి గ్యాస్ ఇస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచాం.. మీ వల్ల పరిపాలన వ్యవస్థ నాశనం అయింది..ప్రజలు నష్టపోయారు.. అదే కాళేశ్వరం పై ఇచ్చంపల్లి , దుమ్మగూడెం పై అనాటి కేబినెట్ లోనే చెప్పా.. మీ అవినీతి కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారు.. మీరు చేసిన నిర్వాకానికి రేయింబవళు ళ్ళ పనిచేసిన కష్టాలు తీరడం లేదు.. ముఖ్యమంత్రి రైతాంగ మహోత్సవాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా రైతులు భారీగా పాల్గొనాలి.. 3600 కోట్లు రైతు భరోసా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల అవుతాయి. ఎన్నికల ముందు ఇచ్చిన సంక్షన్స్ ఎక్కడ ఆపలేదు..అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ మా ట్లాడుతూ. తెలంగాణ లో ఆయిల్ ఫామ్ అభివృద్ధి చేయడానికి తాను స్వయంగా ఆయిల్ ఫామ్ రైతుగా ఫ్యాక్టరీ నిర్మాణానికి పూర్తిక కార్యదీక్షత చేపట్టారు.. స్వయంగా చాలసార్లు ఫ్యాక్టరీ పరిశీలించారు.. గుజరాత్ లో పాల కు కురియన్ మాదిరి ఆయిల్ ఫామ్ కి తుమ్మల నాగేశ్వరరావు .. ఆయిల్ ఫామ్ సాగు తో కోతుల బెడద ఉండదు ,వర్షాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు ఉండవు ఉత్తర తెలంగాణ కు ఈ ఫ్యాక్టరీ ఆయిల్ ఫామ్ సాగు చేసిన వారికి ప్రధాన కేంద్రంగా ఉండబోతుంది.. రేపు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తారు.. రిఫైనరీ కి శంకుస్థాపన చేస్తారు..రైతులంతా ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలి.. దీని ద్వారా ఎలాంటి నష్టాలు లేకుండా లాభాలు ఉంటాయి.. గంటకు 30 టన్నుల నుండి 180 టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది..ఆయిల్ ఫామ్ కి బ్రాండ్ అబాసిటర్ తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్

**మెదక్, మర్చి21 ( ప్రజా తీర్పు):**



మెదక్ పట్టణంలోని నవాబ్పేట ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే రోహిత్ ముస్లిం సోదరులతో కలిసి ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ చివరి రోజు పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ అనందంగా గడుపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈద్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మంబోజి పల్లి చౌరస్తా హనుమాన్ మందిర్ ప్రాంగణం లో మూత్ర విసర్జన చేసిన వాళ్లకి కఠిన చర్యలు తీసుకోవాలి

**మెదక్, మర్చి 21 ( ప్రజా తీర్పు ):**

మెదక్ మండల్ మంబోజి పల్లి చౌరస్తాలో గల హనుమాన్ మందిరం ప్రాంగణంలో నిన్న రాత్రి మూత్ర విసర్జన చేసిన ముస్లిం యువకుడు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెదక్ రూరల్ జ× ఫిర్యాదు చేయడం జరిగింది హనుమాన్ దేవాలయం అపవిత్రం చేసిన సహకరిస్తున్న వారి పై చర్యలు తీసుకుంటామని మంబోజీపల్లి హిందూవులకు సిఐ హామీ ఇవ్వడం జరిగింది...

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

- అమీనాబాద్ మదీనా మసీదులో ఘనంగా రంజాన్ వేడుకలు.
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న.

**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా తీర్పు)**



చెన్నారావుపేట మండలం అమీనాబాద్లోని మదీనా మసీదు రంజాన్ పండుగ సందర్భంగా సోదరభావంతో కళకళలాడింది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ...రంజాన్ పండుగ త్యాగానికి, దయకు మరియు శాంతికి నిదర్శనం. మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పేలా మనమంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ప్రజల రాకతో మసీదు పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సునీత, కడారి సాయిలు, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, ముర్సు శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ చీరా అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, ఎనిమిదో వార్డ్ మెంబర్ సంధ్య,మసీదు అధ్యక్షుడు షేక్ ఇమామ్, ఉపాధ్యక్షుడు షేక్ నబీ, కమిటీ సభ్యులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ షేక్ దస్తగిరి, షేక్ అన్వర్, యూసఫ్, అల్లావల్లి, లాలూ, కరీం, యాకూబ్, నూరుల్లా పాషా, పెద్ద కరీం పాల్గొన్నారు.



## దేవుడు శాసిస్తే... మానవుడు అనుకరిస్తాడు

- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 31.**

శనివారం జగిత్యాల కు విచ్చేసిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం, సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి జీవన్ రెడ్డితో చేసిన చర్చలు విఫలం. రెండు గంటలపాటు బుజ్జగించినా.. మంత్రులను లైట్ తీసుకున్న జీవన్ రెడ్డి దేవుడు శాసించాడు, మానవుడు అనుసరిస్తాడు అంటూ తన నిర్ణయం చెప్పకనే చెప్పిన జీవన్ రెడ్డి. కాంగ్రెస్ ఎపిసోడ్ ఈరోజు తో క్లైమాక్స్ చేరింది. ఇక బి ఆర్ ఎస్ లో చేరడానికి జీవన్ రెడ్డి సన్నాహాలు ఏర్పాటు చేస్తున్న ట్లు అనుచరులు చెప్పకనే చెప్పారు.



## రంజాన్ పండుగ,ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక.

- మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.

**బోడుప్పల్ /మార్చ్ 21 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. బోడుప్పల్ కూతుబ్ షాహీ అలంగిర్ మస్జీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ముస్లిం సోదరులు పరస్పరం అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నివాసంలో ముస్లిం నాయకులు, మస్జీద్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యాకూబ్ ఆధ్వర్యంలో కలుసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసాల ద్వారా సహనం, సేవాభావం, దాతృత్వం పెంపొందుతాయని తెలిపారు. తెలంగాణలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతికి నిదర్శనం అని అన్నారు.అలాగే పేద ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులు వంటి కార్యక్రమాలు చేపడుతోందని, అన్ని రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జీద్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ సమి, మీరావళి, హమీద్, అలీ, మొయిన్, అక్బర్, గౌస్, బోలేష్, పాషా, షఫీ, ఉరూజ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ స్ఫూర్తి సమాజానికి మార్గదర్శకం:

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 21.**



పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ కేవలం ఉపవాసం మాత్రమే కాకుండా, మనసును మార్చుకునే ఆత్మపరిశీలన కాలమని ఆమె పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న విభేదాల మధ్య ప్రేమ, సహనం, పరస్పర గౌరవం మరింత అవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో అన్ని మతాల ప్రజలు కలిసి జీవించే సెక్యులర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ పండగ ఈ విలువలను మరింత బలపరచే అవకాశమని తెలిపారు. పేదలకు చేయూత అందించడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపవాసం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. రంజాన్ సందర్భంగా ప్రజలు మంచి ఆలోచనలు ఆచరణలో పెట్టి, సమాజంలో శాంతి, ఐక్యతను నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా తీర్పు)**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అమీనాబాద్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయన, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసి, మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కౌన్సిలర్ కు ఘన సన్మానం..

**జమ్మికుంట మార్చి 21 ప్రజాతీర్పు**

మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గల జామే మస్జిద్ ఈద్గానందు రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ ఈద్గా యొక్క గద్దె కూలిపోయే దశలో ఉండగా దానిపై తక్షణమే స్పందించి మా యొక్క కౌన్సిలర్ తన సొంత ఖర్చులతో నూతన గద్దెను నిర్మించిన తనను మేము ఎప్పటికీ మర్చిపోమని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులో ఎగిత సుజాత అశోక్ దంపతులు మరిన్ని అత్యున్నత పదవులు అవరోధించారని ముస్లిం కులస్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు మతిన్, యూసఫ్ , అన్వర్, మహబూబా అలీ, అంజత్, అఫ్జల్, గౌస్ ఖాన్, యాకూబ్ లతో పాటు ఆబాది జమ్మికుంటకు చెందిన ముస్లిం సోదరులు అందరూ పాల్గొన్నారు.



## బీసీ కమిషన్ చైర్మన్‌గా సాధ్వి నిరంజన్ జ్యోతి ఎన్నిక -- గంగపుత్ర సంఘం స్వీట్స్ పంపిణీ

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల ప్రతినిధి) మార్చి 21**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్గా సాధ్వి నిరంజన్ జ్యోతి వారిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నాయకులు మాట్లాడుతూ బీసీలలో అత్యంత వెనుకబడినటువంటి కులనికీ ( గంగపుత్ర) చెందిన సాధ్వి నిరంజన్ జ్యోతి వారికి ఇవ్వడం పట్ల గంగపుత్రుడుగా హర్షిస్తూ జ్యోతి రాబోయే రోజుల్లో బీసీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆశిస్తూ మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటూ గంగపుత్రులు సాధ్వి నిరంజన్ జ్యోతి వారిని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో రాణించాలని గంగపుత్రులకు విజ్ఞప్తి చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు తెలంగాణ గంగపుత్రుల సంఘం పట్టణ అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,యువజన విభాగ అధ్యక్షులు మంచిర్ల సదానందం, పంపరి వేణుగోపాల్, బీసీ నాయకులు వేముల అశోక్, మేడి శేఖర్, జంబోజు శ్రీనివాస్, రాచమల్ల రాజేశ్వరి పాల్గొన్నారు.



## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రామగుండం సి పి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 21**

రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గ ను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా. పోలీస్ అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ప్రశాంతమైన శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని సీపీ విజ్ఞప్తి చేశారు.




## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**పీర్జాదిగూడ మార్చ్ 21 (ప్రజాతీర్పు)**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.మైనారిటీ నాయకులు జావీద్ ఖాన్, జిలాని పాషా ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కో-ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని చెప్పారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం రంజాన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమీల్, జహంగీర్, జాఫర్, అలీమ్, పాషా, ఇర్ఫాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా రంజాన్ శుభాకాంక్షలు. ఖాజా ఖాన్ ఇంట ఐక్యత దృశ్యం!

- షేర్ కుర్మా రుచి - స్నేహ బంధం మధురం
- ఖాజా ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు

**పీర్జాదిగూడ, మార్చ్ 21 (ప్రజాతీర్పు )**



పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ ప్రాంతంలో స్నేహభావం, సామరస్యానికి ప్రతీకగా నిలిచే కార్యక్రమం జరిగింది. పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు గౌడ్, బండి సతీష్ గౌడ్, వారి చిన్ననాటి మిత్రులు, కాలనీవాసులు మరియు స్థానిక నాయకులు కలిసి షేక్ సైదాబీ -- ఖాజా ఖాన్ కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఖాజా ఖాన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతి సంవత్సరం సామాజిక సౌహార్దాన్ని పెంపొందించేలా ఈ పండుగను అందరినీ కలుపుకుని జరుపుకోవడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా షేర్ కుర్మా విందు గురించి మాట్లాడుతూ, ఖాజా ఖాన్ ఇంటి ప్రత్యేకతగా నిలిచే ఈ వంటకం ఎంతో రుచికరంగా ఉండటంతో పాటు, అతిథి సత్కారం ఎంత గొప్పగా ఉంటుందో తెలియజేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా ఆహ్వానించి పండుగ ఆనందాన్ని పంచుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మరియు మిత్రులు మాట్లాడుతూ, రంజాన్ పండుగ మన సమాజంలో స్నేహభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. చివరిగా, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సౌభ్రాతృత్వం ఎల్లప్పుడూ నెలకొనాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

- విద్యారంగానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 21**



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి. చూపిందని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్ డి ఎస్, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు అనంతరం మాట్లాడుతూ 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిందని కేవలం 26,674 కోట్లే...! 2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22% మాత్రమేనని,2025-26 ఆర్థిక సంవత్సరంలో 7.6% కేటాయించగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22% మాత్రమే ఈ రెండు బడ్జెట్లలో వ్యత్యాసం కేవలం 0.6% మాత్రమేనని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18% నిధులు కేటాయించాలని నివేదిక ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రసంగాల్లో విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తేటతెల్లం అయిందని, ఈ పద్దులలో కేటాయించిన కేటాయింపుల్లో 80% పై గా కేవలం జీతాలకే సరిపోతుందని,మీరు అంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలే కానీ విద్యామిషన్ నివేదిక అంటున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలలే కానీ ఎలా ఏర్పాటు చేస్తారని,విద్యార్థుల స్కాలర్షిప్ లే పెండింగ్లో ఉన్న పరిస్థితి తెలిసిందే విద్యార్థులు సర్టిఫికెట్ లు తెచ్చుకోలేక అనేక ఇబ్బందులు,పడుతున్నారని,మరోవైపు మౌలిక సదుపాయాలు లేక ప్రాథమిక పాఠశాలలు నుండి యూనివర్సిటీల వరకు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బడ్జెట్లో విద్యకు నామమాత్ర కేటాయింపులు చేయడం విద్యావ్యవస్థను సమూలంగా నాశనం చేయడమేనన, అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి పెదవులల్లో తప్ప ఆచరణలో విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేస్తున్నది అని తేటతెల్లం అవుతుందని అన్నారు

## తెలంగాణ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచి

- బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.

**జమ్మికుంట మార్చి 21 ప్రజాతీర్పు**



శుక్రవారం నాడు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా,పదేళ్ల విధ్వంసం తర్వాత వికాసం కలిగించేలా ఉందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ఉపాధి,మౌలిక సదుపాయాలు,ఆరు గ్యారెంటీలు అమలయ్యేలా బడ్జెట్ లో రూపొందించారని,కొత్తగా కుటుంబానికి జీవిత బీమా అందిస్తున్నామని ఇది చాలా వరకు పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 22న ఆదివారం నుండి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.



## జనఔషధీ కేంద్రాల్లో చౌక ధరలకే మందులు

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 21**

రాష్ట్రంలో మందుల కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా పీఎం జన ఔషధి కేంద్రాల్లో దొరికే చౌక మందులను వినియోగించుకోవాలని కోరారు. శనివారం కరీంనగర్ లోని ముకరంపుర డాక్టర్ స్ట్రీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం"ను ప్రారంభించారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. దీంతోపాటు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందుల కొనుగోలు చేయాలంటే అత్యంత ఖరీదైన వ్యవహారమైందన్నారు. మందులు కొనుగోలు చేసే స్థోమత లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు, ఆర్థిక కష్టాలు తెలుసు కాబట్టే నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు" తెరిచి చౌక ధరకే మందులు అందిస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు అంటే ప్రభుత్వం తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక మందుల దుకాణాలు అని, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనే పథకం కింద నిర్వహించబడుతున్నాయని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందుల అందుబాటులో ఉంచడం, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఈ జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు.. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**పాపన్నపేట/మెదక్ ,మార్చి21: ( ప్రజా తీర్పు ):**



పాపన్నపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం రంజాన్(రంజాన్ సెలెబ్రేషన్స్ ) పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి ంచారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం శనివారం పండుగను ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం పెద్దలు, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రంగధాములపల్లి గ్రామంలో ముగిసిన రంగనాయక స్వామి జాతర

### గోదాదేవి కళ్యాణం మహోత్సవం

**( కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 21**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని రంగధాముని పల్లె గ్రామంలో శ్రీ స్వయంభు వెలసిన రంగనాయక స్వామి దేవాలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంతో ఆయా గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ రంగనాయక స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఘనంగా స్వామివారిని పల్లకిలో మార్కండేయ ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు స్వయంభుగా వెలసిన శ్రీ రంగనాయన స్వామి వార్షికోత్సవం సందర్భంగా శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో ,గ్రామ సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కాసారపు సతీష్ గౌడ్ క్యాషియర్ పెద్దూరిసంతోష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ పెద్దూరి కుమారస్వామి భోగ ప్రశాంత్ రాగల్ల శ్రీనివాస్ జెల్లా ధర్మరాజు సహాయ కార్యదర్శి ఈర్తి బక్కయ్య, వేములవాడ శ్రీనివాస్ ఎలుక తిరుపతి నడిమెట్ల ప్రమోద్ గడ్డం రాజిరెడ్డి దాసరి రాజమల్లు కార్యవర్గ సభ్యులుగా వేములవాడ మహేష్ బర్ల గంగన్న, మాటేటి సాయి కిరణ్ కనపర్తి తిరుపతి పెద్దూరి రవీందర్ అన్ని సంఘాల కుల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## పసిడి పయనమెటు!.. ఈ వారంలో భారీగా తగ్గిన తులం ధర


బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. ఈ ఏడాది మొదట్లో ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పుత్తడి అంతే వేగంతో కిందికి పడిపోతున్నది. త్వరలో రూ.2 లక్షలకు చేరుకుంటున్నదన్న అంచనాలతో చిన్న స్థాయి నుంచి కార్పొరేట్ వర్గాలు కూడా భారీగా పెట్టుబడులు పెట్టారు. ముఖ్యంగా తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టుపెట్టి భారీ స్థాయిలో నిధులు తీసుకొని కొనుగోళ్లు చేసిన వారు ప్రస్తుతం లబోదిబోమంటున్నారు. రికార్డు స్థాయికి చేరుకుంటాయని అంచనావేసిన భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన వారికి ప్రస్తుతం గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకూ తీవ్రతరమవుతుండటంతో ఈ ఇబ్బందికర పరిస్థితుల్లో బంగారం ధరలు భారీగా పెరగాల్సింది పోయి కిందికి పడిపోతున్నాయి. ఈ అనిశ్చితుల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారం భవిష్యత్తులో ఎటు పయనిస్తున్నదో అనే బెంగ తీవ్రతరమైంది. ఈ వారంలో గోల్డ్ ధర భారీగా పడిపోయింది. శనివారం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఏకంగా 4,600 డాలర్ల దిగువకు పడిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణం కారణంగా ప్రస్తుత సమీక్షలో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయం కూడా ధరలు పతనానికి ఆజ్యంపోసింది.

### నాలుగు దశాబ్దాల క్రితం ఇలాగే..

1983 తర్వాత ఒకే వారంలో ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. గత నాలుగు దశాబ్దాల క్రితం బంగారం ఇంతటి స్థాయిలో పతనం చెందడం కూడా ఇదే తొలిసారి. 1979-80 మధ్యకాలంలో పుత్తడి ధర భారీగా పెరిగింది. అప్పట్లో ఔన్స్ గోల్డ్ ధర 850 డాలర్లకు చేరుకున్నది. అప్పట్లో కూడా ఇప్పటిలాగే ఇరాన్‌లో విప్లవం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ అనిశ్చిత పరిస్థితుల్లో బంగారం ధర రికార్డు స్థాయిలో పెరిగినప్పటికీ మూడేండ్ల తర్వాత 1983 లో గోల్డ్ బుడగ పేలిపోయింది.ద్రవ్యోల్బణం నియంత్రించే లక్ష్యంగా అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను సవరించాలని నిర్ణయం తీసుకోవడంతో గోల్డ్ రేటు ఏకంగా పాతాళంలోకి పడిపోయాయి. అప్పట్లో ధర సగానికి సగం 400 డాలర్ల దిగువకు జారుకున్నది. ప్రస్తుతం కూడా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. 2022 వరకు బంగారం ధరలు తగ్గుతూ వచ్చాయి. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతూనే ఉన్నది.

### క్రూడాయిల్ పెరిగినప్పటికీ...

బ్యారెల్ క్రూడాయిల్ ధర 40 డాలర్ల వరకు పెరిగినప్పటికీ బంగారం ధర పెరగక పోవడం విశేషం. భారీగా పడిపోతున్నది. అనూహ్యంగా డాలర్‌కు డిమాండ్ నెలకొనడం ఈ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బ్యారెల్ క్రూడాయిల్ ధర 200 డాలర్లకు పెరిగితే మాత్రం ఔన్స్ గోల్డ్ మాత్రం 5,400-6,000 డాలర్లకు చేరుకోవచ్చునని అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది తొలి నెల జనవరిలో ఔన్స్ ధర 5,600 డాలర్ల పైకి చేరుకున్నది. పలు సెంట్రల్ బ్యాంక్‌లు ఎగబడి కొనుగోలు జరపడం, ఫెడ్ చీఫ్ వ్యాఖ్యలు ధరలు పడిపోవడానికి ప్రధాన కారణాలని ట్రేడర్లు వెల్లడిస్తున్నారు. బంగారంతోపాటు వెండి ధరలు 70 డాలర్ల దిగువకు పడిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దు. తీవ్ర హెచ్చుతగ్గుదల మధ్య కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు చేయకపోవడం శ్రేయస్కరం. ఈ పరిస్థితులు ఎటువైపు తీసుకెళ్తాయో తెలియదు.




## రెడ్డీస్ నుంచి టైప్-2 మధుమేహం ఇంజెక్షన్

టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం దేశంలో డీజీసీఐ ఆమోదం పొందిన మొట్టమొదటి సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ 'ఒబెబా-ఆర్'ను విడుదల చేస్తున్నట్టు ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ ప్రకటించింది. దేశంలో టైప్-2 మధుమేహ నిర్వహణ కోసం, అధునాతన జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగోనిస్ట్ ఆధారిత చికిత్స లభ్యతను విస్తరించడంలో సెమాగ్లుటైడ్ కోసం డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా(డీజీసీఐ) ఆమోదం పొందిన తొలి సంస్థ రెడ్డీస్ కావడం విశేషం. ఒబెడా ఆర్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ 2 ఎంజీ, 4ఎంజీ మోతాదుల్లో లభించనున్నది. ఇది సులభమైన పెన్ పరికరంతో వారానికి ఒకసారి చర్మం కింద ఇచ్చేందుకు వీలుగా దీనిని తయారు చేసింది. రెండు మోతాదుల్లోని ప్రతి పెన్ కనీసం వారానికి 4 డోసుల మోతాదుల్లో లభించనున్నది. రెండు మోతాదులకు రోగికి అయ్యే ఖర్చు నెలకు రూ.4,200.




## హైదరాబాద్‌లో ప్రోజో.. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్

ప్రముఖ బీ2సీ, బీ2బీ సేవల సంస్థ ప్రోజో.. హైదరాబాద్‌లో మరో గిడ్డంగిని ప్రారంభించింది. హైదరాబాద్‌కు సమీపంలోని మేడ్చల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌తో మొత్తం తొమ్మిదికి చేరుకున్నాయి. దీంతో దక్షిణాదిలో సంస్థ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల సంఖ్య 26కి చేరుకోగా, వీటిని 17 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పింది. బీ2సీ, బీ2బీ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని సరికొత్త సెంటర్‌ను నెలకొల్పినట్టు, అలాగే దక్షిణాదిలో మరింత బలోపేతం కావడానికి ఈ సెంటర్లు దోహదం చేయనున్నాయని కంపెనీ ఫౌండర్, సీఈవో అశ్విని జాఖర్ తెలిపారు.

# సంక్షేమ రంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

- చేయూత పెన్షన్స్ పెంపుకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం

**మెదక్, మర్చి 21 ( ప్రజా తీర్పు )**




రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు నిధుల కోతకు నిరసనగా మెదక్ పట్టణంలో జంబికుంత రోడ్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించింది.ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలి.కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను పూర్తిగా విస్మరించారు.2025-26 బడ్జెట్లో 77 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదు.మహిళా,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 3143 కోట్లు కేటాయించిందని, ఇందులో వికలాంగుల సంక్షేమనికి ఎంత కేటాయించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు. 2023 డిసెంబర్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూలు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుంది.పుట్టిన బిడ్డ నుండి 5 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను గుర్తించి, శాశ్వత అంగవైకల్యంగా మారకుండా నీవరించడానికి ప్రకటించిన బాలభరోసా పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా పథకాన్ని ఏవిదంగా అమలు చేస్తారు. వికలాంగులకు సహాయ పరికరాల కొనుగోలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదు.ప్రభుత్వ కార్యాలయలను వికలాంగులు వినియోగించుకునెందుకు అనుకూలంగా లేని 95 శాతం ప్రభుత్వం కార్యాలయాలను వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చుడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. బడ్జెట్లో స్పెషల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది.ఇంటర్మీడియట్ చదువుతున్న వికలాంగులకు రేట్రోఫిట్టెడ్ మోటారైజ్డ్ వాహనాలను అందించాలని బడ్జెట్లో ప్రస్తావించిన ప్రభుత్వం, నిధులు మాత్రం కేటాయించలేదు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగాలకు గత సంవత్సరంతో పోలిస్తే భారీగా నిధుల కోతను విధించిందని విమర్శించారు సంక్షేమ రంగాన్ని విస్మరించి ప్రజా పాలన గురించి ప్రభుత్వం మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వం బడ్జెట్ ని సవరించాలని సంక్షేమ రంగానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యురాలు కే కవిత జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి సహాయ కార్యదర్శి వెంకట్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీల బకాయి వేతనాలు చెల్లించాలి, పోటో తీసే పద్ధతిలో మార్పు చేయాలి.

- భూ సమస్యలు పరిష్కరించాలి ..
- పెండింగ్ లో ఉన్న రోడ్లు, మైనర్ ఇరిగేషన్ పనులకు నిధులు
- కేటాయించాలి, సి. పీ. ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆడివయ్య డిమాండ్

**మెదక్, మర్చి 21 (ప్రజా తీర్పు):**

జిల్లాలో ప్రజాసమస్యల పై మార్చి 24 న జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సి.పి. ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆడివయ్య పిలుపునిచ్చారు.శనివారం నాడు మెదక్ లోని కేవల్ కిషన్ భవన్ లో జరిగిన సి.పి. ఎం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆడివయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పార్టీ కార్యకర్తలు జిల్లాలో గత 15 రోజులుగా సి.పి. ఎం కార్యకర్తలు ప్రజా సమస్యల పై సర్వే చేయగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆడివయ్య పేర్కొన్నారు.జిల్లా లో అనేక గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు.పని ప్రారంభించిన దగ్గర చేసిన పనికి కూలీ డబ్బులు రావడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయడం కోసం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు పడుతున్నారని దుయ్యబట్టారు.ఈ కుట్రలో భాగంగానే రెండు పూటల పోటోలు తీసే పద్ధతి వల్ల సిగ్నల్ లేక చేసిన పనికి కూలీ రాక పోవడంచే కొందరు పనికి దూరం అవుతున్నారని అన్నారు.ఎండలు ముదిరిన పని ప్రదేశంలో నీడ, మంచి నీటి సౌకర్యం కల్పించడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఉపాధి హామీ పని పై పూర్తి అనుభవం ఉన్న క్షేత్ర సహాయకులు లేకపోవడంచే పనుల నిర్వహణలో తీవ్ర అలసత్వం జరుగుతుందన్నారు.కేంద్రప్రభుత్వం నిధులు 90% నుండి 60% నికి తగ్గించడం ద్వారా పథకం నిర్వీర్యం అయ్యే పరిస్తితి వచ్చిందన్నారు.ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఆడివయ్య డిమాండ్ చేశారు.జిల్లాలో అనేక భూ సమస్యలు, రోడ్లు, సాగునీటి కాలువల పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.మెదక్,నర్సాపూర్ లాంటి పట్టణాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఉన్న పేదలకు కేటాయించడం లేదని విమర్శించారు. ఇప్పటికే నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం 24 వ తేదీన మెదక్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సి.పి. ఎం జిల్లా కార్యదర్శి కె.నరసమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం,కే.మల్లేశం, బాలమని,మహేందర్ రెడ్డి,కార్యవర్గ సబ్యులు నాగరాజు,సంతోష్, ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## రూ.6,337 కోట్ల పన్ను చెల్లించాలని ఎస్‌బీఐకి ఆదాయపు పన్ను నోటీసు!

ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) భారీ పన్ను నోటీసులను అందుకుంది. 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి రూ. 6,337 కోట్ల(వడ్డీతో సహా) పన్ను చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందుకున్నట్టు సదరు బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే నోటీసులను సవాలు చేస్తామని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు తన పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తక్కువగా చూపించిందని ఆదాయపు పన్ను శాఖ అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే, పన్ను నిబంధనల ప్రకారమే మినహాయింపులు లెక్కించినట్టు ఎస్‌బీఐ చెబుతోంది. అయితే మార్చి 20వ తేదీ శుక్రవారం నాడు స్టాక్ ఎక్స్ఛేంజీలకు బ్యాంకు జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్ ఆర్థిక ప్రపంచంలో పెద్ద కలకలం రేపింది. బ్యాంకు అందించిన సమాచారం ప్రకారం.. ఆదాయపు పన్ను శాఖ ఇటీవల బ్యాంకు ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ లోతైన సమీక్షలో పన్ను అధికారులు బ్యాంకు నివేదించిన కొన్ని ఖర్చులను లేదా క్లెయిమ్‌లను తిరస్కరించారు. ఆర్థిక పరిభాషలో ఈ పద్ధతిని "తిరస్కరణ" (డిసలోవెన్స్) అని అంటారు. ఈ క్లెయిమ్‌లు, ఆదాయపు పన్ను శాఖ విధించిన అధిక వడ్డీతో కలిసి, రూ.6,338 కోట్ల భారీ బాధ్యతకు దారితీశాయి. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌ల ప్రకారం, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 143(3), 144జ(3), 144దీల కఠినమైన నిబంధనల కింద ఈ ఉత్తర్వును మార్చి 19, 2026న జారీ చేశారు. ఈలోగా పన్ను నిబంధనలు, క్లెయిమ్‌లకు సంబంధించి ఇలాంటి అనేక కేసులు గత కొన్నేళ్లుగా న్యాయస్థానంలో విచారణలో ఉన్నాయని బ్యాంకు యాజమాన్యం తన నివేదికలో స్పష్టం చేసింది. దీని అర్థం ఆదాయపు పన్ను శాఖ నుండి వచ్చిన ఈ తాజా నోటీసు ఏదో కొత్త లేదా విడిగా జరిగిన పొరపాటు ఫలితం కాదు. బదులుగా ఇది ఆ శాఖకు, బ్యాంకుకు మధ్య కొనసాగుతున్న సుదీర్ఘ పన్ను వివాదాల పరంపరలో ఒక భాగం. ఈ రూ. 6,338 కోట్ల మొత్తం చాలా పెద్దది. బ్యాంక్ నిర్దేశించిన ప్రాముఖ్యత పరిధిలోకి వస్తుంది కాబట్టి, కార్పొరేట్ పారదర్శకతకు అనుగుణంగా బ్యాంక్ ఈ సమాచారాన్ని తన వాటాదారులతో, సాధారణ ప్రజలతో ఎటువంటి ఆలస్యం లేకుండా పంచుకుంది.ఈ భారీ డిమాండ్ వల్ల తమ వ్యాపార కార్యకలాపాలపై గానీ, రోజువారీ పనులపై గానీ ఏమాత్రం ప్రభావం ఉండదని ఎస్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయి. అంతేకాకుండా, బ్యాంకు ఈ నిర్ణయాన్ని మౌనంగా అంగీకరించదు. ఈ పన్ను డిమాండ్‌పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా ఈ ఉత్తర్వును సవాలు చేయడంతో పాటు, నిర్దేశిత కాలపరిమితిలోగా సంబంధిత అప్పీలేట్ అధికారుల ముందు అధికారిక అప్పీల్ దాఖలు చేయడం కూడా ఉంటుంది.

## కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా పార్క్ ధర్నాకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసులో కరపత్రం రిలీజ్

### సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మార్చి, 21**




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికి సంక్షేమ అభివృద్ధికి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఈ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం బాధాకరం ఈ విషయంపై ఇప్పటివరకు వికలాంగులు సంఘాలు సంస్థలు మరియు సామాజిక కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది అయినా ఏమాత్రం స్పందించడం లేదు వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం 2023 మరియు 2025 ఈ రెండు సంవత్సరాలు ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలను నిర్వహించలేదు అయితే 2023, 24 సంవత్సరంలో ఇవ్వవలసిన సహాయ పరికరాలు ఉపకరణాలు సరైన సమయంలో ఇవ్వకపోవడం వలన ఆ సంవత్సరంలో లబ్ధిదారులు పొందవలసిన లబ్ధిని, అవకాశాలు కోల్పోవడం జరిగింది వికలాంగులకు హక్కులుగా అందించవలసిన పరికరాలను సరైన సమయంలో ప్రభుత్వం ఉపసంహరించడం జరిగింది. 2026 జనవరిలో రెండు సంవత్సరాల జాప్యంతో ఇచ్చి అదేదో దాతృత్వంతో అందించినట్లు జేబులో నుంచి తీసి బిక్షం వేస్తే బతుకుతున్నట్టుగా పంపిణీ కార్యక్రమంలో మంత్రులు మాట్లాడడం జరుగుతుందని, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 21 రకాల వైకల్యాలు కలిగిన వారి జనాభా రాష్ట్ర జనాభాతో దాదాపు 15 శాతం ఉండగా ఓట్లలో ఐదు శాతం ఓట్లు ఓటర్లు ఉన్నారు. ప్రభుత్వాలు ఎన్నుకోవడంలో కావచ్చు లేదా రాష్ట్ర జాతీయ అభివృద్ధిలో కావచ్చు ఇంత శాతం ఉన్న వికలాంగుల జనాభా అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యానికి గురి చేయడం ఎంతవరకు సమంజసం?. వికలాంగులు ఏ ఒక వర్గానికి మతానికో ప్రాంతానికి పరిమితం కారు. కుటుంబం నుంచి సమాజం నుంచి వివిధ రకాలుగా నిరాధారణకు గురవుతున్నారు. మేనిఫెస్టోలో నీ అంశాలతో పాటు ఇతర సమస్యలు పరిష్కార సాధనకై సమాజంలో ఉన్న పార్టీలు ప్రజా సంఘాలు దివ్యాంగుల శ్రేయోభిలాషులు సహకారంతో 9 అంశాల అంశాల సాధనకై వికలాంగుల రీడింగ్ నిరాహార దీక్షలు. మేనిఫెస్టోలో అంశాలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి సమాజంలోని అన్ని పార్టీలు శ్రేయోభిలాషులు, ప్రజాసంఘాలు సహకారంతో తొమ్మిది రకాల అంశాల సాధనకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ కి వెళ్లి తమకు మద్దతుకు తెలుపుమని కోరడం జరిగింది. మల్లన్న తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఇందిరా పార్కులో ఇందిరా పార్క్ లో 25న జరగబోయే మేనిఫెస్టో సాధన సమితి నిర్వహించబోయే ధర్నాకు తీన్మార్ మల్లన్న ఆఫీసులో కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు సాధన సమితి నాయకులు మొరిగాడి నరసింహ గౌడ్ మల్లేష్, సిహెచ్ వేణు గౌడ్, మొక్క ఉపేందర్, చంద్రశేఖర్ యాదవ్, వంశరాజ్ రామచందర్, భాగం శ్రీనివాసరావు, మరుగుజ్జు సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కామెరాన్ కొత్త ప్రపంచ రికార్డు.. 50మీటర్లు 20.88 సెకన్లలో

**కామెరాన్ కొత్త ప్రపంచ రికార్డు.. 50మీటర్లు 20.88 సెకన్లలో చైనా స్విమ్మింగ్ ఓపెన్‌లో ఆస్ట్రేలియా యువ స్విమ్మర్ కామెరాన్ మెక్‌ఎవాయ్ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. శనివారం జరిగిన పురుషుల 50మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్‌లో కామెరాన్ 20.88 సెకన్లలోనే పూర్తి చేశాడు.**



చైనా స్విమ్మింగ్ ఓపెన్‌లో ఆస్ట్రేలియా యువ స్విమ్మర్ కామెరాన్ మెక్‌ఎవాయ్ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. శనివారం జరిగిన పురుషుల 50మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్‌లో కామెరాన్ 20.88 సెకన్లలోనే పూర్తి చేశాడు. తద్వారా 17 ఏండ్లుగా బ్రెజిల్ స్విమ్మర్ సెజార్ సియోల్‌లో(20.91సె) పేరిట ఉన్న వరల్డ్ రికార్డును తాజాగా కామెరాన్ తుడిచిపెట్టాడు. అయితే 2009లో సూపర్ సూట్ ఎరాగా పేరొందిన సమయంలో సెజార్‌తో పాటు పలువురు స్విమ్మర్లు 150కి పైగా ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. ఈ సూట్లకు నీటిపై తేలియాడే లక్షణంతో పాటు అదనపు ప్రయోజనాలు ఉన్నాయన్న కారణంతో వీటిపై నిషేధం విధించారు. తన ప్రపంచ రికార్డుపై కామెరాన్ స్పందిస్తూ 'పోటీకి ముందు నా వ్యక్తిగత ప్రదర్శన(21.06సె) అధిగమిస్తానన్న నమ్మకం నాకుంది. తొలుత 20.99 సెకన్లు అయినా చేరుకుంటా అనుకున్నా..కానీ 20.88 సెకన్లలో పూర్తి చేయడం నమ్మలేకపోతున్నా' అని అన్నాడు. తన రికార్డును తిరుగరాసిన కామెరాన్‌ను సియోల్ ప్రత్యేకంగా అభినందిస్తూ ట్వీట్ చేశాడు.



## ఆకాశ్‌దీప్ ఔట్.. ఐపీఎల్‌కు పూర్తిగా దూరం

ఐపీఎల్ మాజీ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉన్నది. ఇప్పటికే గాయం కారణంగా హర్షిత్ రానా లీగ్‌కు పూర్తిగా దూరం కాగా, తాజా ఈ జాబితాలో యువ పేసర్ ఆకాశ్‌దీప్ చేరాడు. వెన్నెముక గాయంతో ఆకాశ్‌దీప్ ఎనిమిది వారాల పాటు ఆటకు దూరం కానున్నాడు. దీంతో ఈనెల 28 నుంచి మొదలయ్యే ఐపీఎల్‌తో పాటు స్వదేశం వేదికగా ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే ఏకైక టెస్టుకు ఆకాశ్‌దీప్ అందుబాటులో లేకుండా పోయాడు. 'ఆకాశ్‌దీప్ వెన్నెముక కింది భాగంలో గాయమైంది. పూర్తి స్థాయిలో కోలుకునేందుకు ఎనిమిది నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగా ఐపీఎల్‌తో పాటు ఆఫ్ఘానిస్థాన్‌తో టెస్టుకు అతను ఎంపికయ్యే అవకాశాలు లేవు'అని శనివారం బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. చివరిసారి రంజీ ట్రోఫీలో జమ్మూ కశ్మీర్‌తో సెమీఫైనల్ మ్యాచ్ ఆడిన ఈ 29 ఏండ్ల యువ పేసర్ అప్పటి నుంచి ఆటకు దూరమయ్యాడు.



## ఐర్లాండ్‌తో రెండు టీ20లు

భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య టీ20 సిరీస్ అధికారికంగా ఖరారైంది. ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమ్‌ఇండియా..ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా శనివారం అధికారికంగా ప్రకటించారు. దాదాపు 19 ఏండ్ల తర్వాత తొలిసారి బెల్‌ఫాస్ట్‌లో ఆడబోతున్న భారత్..జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌తో తలపడుతుంది. ఐర్లాండ్ క్రికెట్ హై ఫెర్ఫార్మెన్స్ డైరెక్టర్ గ్రహం వెస్ట్ సిరీస్‌పై ప్రకటన నేపథ్యంలో బీసీసీఐ స్పందిస్తూ తాజాగా షెడ్యూల్ ప్రకటించింది. ఇదిలా ఉంటే జూలై 1నుంచి 19వ తేదీ వరకు ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో పాటు టీమ్‌ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది.

## టీటీ చాంప్స్ మానవ్, యశస్విని



జాతీయ సీనియర్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో మానవ్ థక్కర్, యశస్విని గోర్పడె విజేతలుగా నిలిచారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు(పీఎస్‌పీబీ) ప్యాడ్లర్ మానవ్ థక్కర్ 11-2, 11-4, 6-11, 11-9, 11-3తో జీత్ చంద్రా(రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు)పై అద్భుత విజయం సాధించాడు. పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో మానవ్ ప్రత్యర్థిని వరుస గేముల్లో చిత్తుచేశాడు. తొలి గేమ్‌ను 11-2తో కైవసం చేసుకున్న మానవ్ మ్యాచ్ ఆసాంతం అదే దూకుడు కొనసాగించాడు. మరోవైపు మహిళల సింగిల్స్ తుది పోరులో యశస్విని 11-6, 12-14, 11-5, 9-11, 13-11, 6-11, 11-8తో సింద్రెల్లా దాస్(పీఎస్‌పీబీ)పై విజయం సాధించింది. తొలి గేమును 11-6తో దక్కించుకున్న యశస్వినికి మ్యాచ్ సాగుతున్న కొద్దీ సింద్రెలా దీటైన పోటీనిచ్చింది. ఓవరాల్‌గా జాతీయ టీటీ చాంపియన్‌షిప్‌లో తొలిసారి మానవ్, యశస్విని టైటిల్ విజేతలుగా నిలిచారు.



## తన్వి పోరాటం ముగిసె

ఒర్లీన్స్ మాస్టర్స్ టోర్నీలో భారత యువ షట్లర్ తన్విశర్మ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో తన్వి 9-21, 16-21తో మాజీ ప్రపంచ చాంపియన్ నజోమి ఒకుహర(జపాన్) చేతిలో ఓటమిపాలైంది. 35 నిమిషాల్లోనే ముగిసిన పోరులో తన్వి..ఒకుహరకు దీటైన పోటీనివ్వలేకపోయింది. టోర్నీలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన తన్వి.. ఒకుహరతో పోరులో అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. గతేడాది సయ్యద్ మోదీ టోర్నీలో ఒకుహరకు షాకిచ్చిన తన్వి ఈసారి ఆ మ్యాజిక్‌ను పునరావృతం చేయలేకపోయింది. తన అనుభవాన్నంతా ఉపయోగిస్తూ ఒకుహర వరుస గేముల్లో మ్యాచ్‌ను తన వశం చేసుకుంది.






Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020